విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా
మంగళవారం 10, సెప్టెంబరు -2024 4 పేజీలు

కావలి వినాయక చవితి నిమజ్జనంలో అపశృతి

విశాలాంధ్ర -కావలి :వినాయక నిమజ్జనానికి వెళుతూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ టైర్ కింద పడి యువకుడు మృతి చెందాడు. కావలి పట్టణంలోని ఇంద్రానగర్ కి చెందిన మొగిలి రమేష్ (27) మూడవరోజు వినాయకుడి నిమజ్జనానికి తుమ్మలపెంట సముద్రానికి బయలు దేరారు. కొలదిన్నె గిరిజన కాలనీ సమీపంలో ట్రాక్టర్ పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. ట్రాక్టర్ టైర్ అతనిపై ఎక్కడంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు రమేష్ ని హుటాహుటిన కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించగా రమేష్ మృతి చెందాడని వైద్యులు నిర్ధారించి పోస్టుమార్టానికి తరలించారు. ఎంతో ఆనందంగా వినాయక పండుగ జరుపుకొని నిమజ్జనానికి వెళుతూ రమేష్ చనిపోయాడని తెలుసుకున్న కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. రమేష్ బేల్దారి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని,మరణించాడు అని తెలియడంతో ఇంద్రానగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

సింగ్ నగర్‌లో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పర్యటన

వరద ప్రాంతాలలో మంత్రులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: బాధితులకు అందుతున్న ఆహారం, నిత్యావసరాలు, పారిశుద్ధ్య నిర్వహణ సరఫరా పై తాత్కాలిక ఇంచార్జి బుచ్చి నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, మంత్రి ఆరా తీశారు. కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తెలియజేస్తూవరద ప్రభావిత ప్రాంతాల శరవేగంగా పారిశుద్ధ్యం పనులు జరుగుతున్నాయి అని అన్నారుసింగ్ నగర్ లో చాలా వరకు వరద తగ్గిపోయిందని తెలిపారు. డ్రైన్‌లలో పూడిక తీత పనులు,చెత్త తరలింపు వేగంగా జరుగుతుందని స్పష్టం చేశారు. ఇళ్లతో పాటు రోడ్లను కూడా ఫైర్ ఇంజన్లతో శుభ్రం చేసున్నామన్నారు.వరద బాధితులకు అవసరమైన ఆహారం,నిత్యావసరాలు, సమయానికి పంపిణీ చేస్తున్నామని తెలియ జేశారు. ప్రభుత్వం సాయాన్ని సంతృప్తి పరిచిన వరద బాధితులు. ప్రభుత్వం అంది స్తున్న సహాయక చర్యలపై మంత్రి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డిని మంత్రి నారాయణ అభినందించారు. బుడ మేరుకు పడిన మూడో గండి పూడ్చివేత పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి తెలియజేశారు గండి పూడ్చిన 12 గంటల్లో నీరు పూర్తిగా తగ్గిపోతుందని....ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు.

వరద ప్రాంతాలలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు :

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో.కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తో కలిసి, విజయవాడ పరిధిలోని వరదముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా మైలవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ పరిధిలోని గొల్లపూడి వంతెన, జక్కంపూడి హౌసింగ్ కాలనీల్లో ముమ్మరంగా పర్యటించారు. మోకాలు లోతునీళ్లలోనే ప్రతి ఇంటికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న నిత్యవసర వస్తువులు సరిగ్గా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తమ ప్రాంతంలో మొదటి అంతస్తులు మొత్తం పూర్తిగా నీటిలో మునిగిపోయాయని పలువురు మహిళలు చెబుతూ... వారం నుంచి తాము అనుభవించిన బాధలన్నీ నాగేశ్వరరావుతో పంచుకున్నారు. కొంతమంది తమకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇళ్ళు, దుకాణాల్లో వస్తువులన్నీ పనికి రాకుండా పోయాయని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఇళ్లల్లోకి స్వయంగా వెళ్లి పరిస్థితిని చూశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టడంతో ప్రాణనష్టం తప్పిందని మహిళలు ఎమ్మెల్యేలతో చెప్పారు. ప్రభుత్వంతోపాటు దాతలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆహారం, మంచినీరు, నిత్యావసర వస్తువులు అందించారని బాధితులు చెప్పారు. సోమవారం మధ్యాహ్నానికి విద్యుత్ సరఫరా పూర్తిస్థాయిలో పునరుద్ధరించారని తెలిపారు. ఇంకా కొన్నిచోట్ల ఇళ్లల్లో జరుగుతున్న బురద క్లీనింగ్ పనులు జరుగుతుండగా నేతలు పరిశీలించారు.సాయంత్రం మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామితో కలిసి ఇంటూరి నాగేశ్వరరావు, వైయస్సార్ కాలనీలో పర్యటించారు. ప్రతి వీధికి వెళ్లి బాధితు లతో మాట్లాడారు. ఎమ్మె ల్యే నాగే శ్వరరావు గమనించారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులకు ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారవేదికలోముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులు ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలోజిల్లా కలెక్టర్ ప్రజాసమస్యలపరిష్కార వేదికను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలు రీఓపెన్ కాకుండా చర్యలు తీసు కోవాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలుప్రభుత్వంవిధించిన గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలనిఆయనచెప్పారు.జిల్లాలోప్రజాసమస్యలపరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సరైన కారణంలేకుండా తిరస్కరించ వద్దని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లాపరిషత్ సీఇఓ కన్నమనాయుడు, జిల్లాపంచాయతీ అధికారి సుస్మితారెడ్డి, రవాణా శాఖ ఉపకమిషనర్ చందర్,ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయరత్నం, జిల్లావిద్యాశాఖ అధికారి పివిరామారావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

వరద సహాయక చర్యల్లో చంద్రబాబు విఫలం : మాజీ మంత్రి కాకాణి విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు, వైయస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాజీ మంత్రి కాకాణిగోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వరద మరణాలన్నీ కచ్చితంగా ప్రభుత్వ హత్యలే ముందస్తుహెచ్చరికల్లోనూ ప్రభుత్వ వైఫల్యం ఇప్పుడు కూడా పబ్లిసిటీ కోసంనానా హంగామా అంతే తప్ప వరద బాధితులకు ఒరిగిందేమీ లేదు అయినా ఏదేదో చేస్తున్నట్లు ఎల్లో మీడియాలో ప్రచారం ఇకనైనావరద బాధితులపై దృష్టి పెట్టండి తేల్చి చెప్పిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దాన్ని కప్పి పుచ్చుకోవడానికే సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారనిమాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు.ముందస్తు జాగ్రత్తల్లోనే కాకుండా, సహాయక చర్యల్లో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన స్పష్టం చేశారు. ఎంతసేపూ గత ప్రభుత్వాన్ని, జగన్‌ను నిందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని, తమ పార్టీ నేతలను టార్గెట్ చేసి కేసులతో వేధించడం సీఎం చంద్రబాబు దినచర్యగా మారిందని దుయ్యబట్టారు. బుడమేరుకుసరిగ్గా 60 ఏళ్ళ క్రితమే వరద వచ్చి అప్పట్లోనే పదిమందిమరణించినవిషయాన్ని ప్రస్తావించినకాకాణి,ఇవన్నీ చంద్రబాబుకు తెలియదా? అనిప్రశ్నించారు.చంద్రబాబు.. మీది రియల్ టైం గవర్నెన్స్ అంటారు కదా?మరి ఇవన్నీ ముందే ఎందుకు పసిగట్టలేదని కాకాణిప్రశ్నించారు. కృష్ణానదిపై ఫ్లాష్ ఫ్లడ్స్ వస్తే ఫ్లడ్ కుషన్ ఎందుకు చేయలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా? అని గట్టిగా నిలదీసిన ఆయన, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వానికి అలెర్ట్ ఇచ్చినా చంద్రబాబుకు ప్రజలప్రాణాలంటే లెక్కలేక పోవడం వల్లే ఇంతమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనన్నారు.లక్షలాది జనాన్ని గాలికొదిలేసి,చంద్రబాబు మాత్రం తన అక్రమ కట్టడం నుంచి పారిపోయి కలెక్టరేట్‌ను పునరావాసకేంద్రంగా మార్చుకున్నారన్నారు.జనాన్ని మాత్రం తరలించలేదని,పైగా తన ఇల్లు మునిగిపోయిందంటే పరువు పోతుందని కలెక్టరేట్‌లోఉంటూ కలరింగ్ ఇచ్చారని కాకాణి ఎద్దేవాచేశారు.అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలదృష్టి మళ్లించడానికిచంద్రబాబు, డైవర్షన్‌పాలిటిక్స్‌మొదలుపెట్టారన్న ఆయన, ఎక్కడో బోట్లు కొట్టుకుపోతేదానికివైఎస్ఆర్‌సీపీకు ముడి పెట్టడంకుట్రలో భాగమేనన్నారు స్కిల్ స్కామ్‌లో పక్కా ఆధారాలతో చంద్రబాబును అరెస్టు చేస్తే, అది అక్రమ అరెస్ట్ అంటూ ఎల్లో మీడియా గగ్గోలు పెట్టిందన్న మాజీ మంత్రి, అన్ని ఆధారాలు ఉండబట్టే, చంద్రబాబును జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారని చెప్పారు.

జిల్లాలో రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

కాలువల మరమ్మతులను తక్షణంచేపట్టాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :జిల్లాలోని రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి చిరసాని కోటిరెడ్డి,జిల్లా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శు షేక్ షాన్వాజ్,గంగపట్నంరమణయ్యలు సోమవారం జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం నెల్లూరులోని కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తి వేదిక లో వారు కలెక్టర్లతో మాట్లాడుతూ జిల్లాలోని రైతులు ఇప్పుడే కోతలు కోయడం మొదలుపెట్టారని ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.18,700 ఉండగా జిల్లాలోని కొంతమంది మిల్లర్లు దళారులు రైతుల వద్ద నుంచి కేవలం 17వేలకే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనివలన జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం రైతులు వదిలించి నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో సోమశిలమరమ్మత్తుల విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని భవిష్య త్వరలో నెల్లూరు జిల్లాలో రాబోయే తుఫాను వరద తాకిడికి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే పలు కాలువలు బాగా కూడికలుతో నిండిపోయి ఉన్నందున కూడికలు తీయని పక్షంలో వాటి ద్వారా నీటిని నిల్వ చేసుకోలేకపోవటంతో కాల్వ నుంచి వచ్చే నీలంతా కూడా పొలాల్లోకి వెళ్లి రైతులు తీవ్రంగా నష్టపోయి పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కనుక జిల్లా కలెక్టర్లు దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి సెప్టెంబర్ ఆఖరిలోగా నెల్లూరు జిల్లాలోని అన్ని పంట కాలువలకు కూడికలు తీయించి వాటికి అన్నిటికీ రివర్మెంట్ వాల్ మరమ్మతులు పూర్తి చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా కలెక్టర్ డిమాండ్ చేశారు. వీరి డిమాండ్లపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే వాటిపైన తగిన చర్య తీసుకునేందుకు ఇరిగేషన్ అధికారులను ఆదేశిస్తారని వీరికి హామీ ఇచ్చారు.

రాష్ట్ర కమ్మర తెగ చైర్మన్‌గా కండ్రాతి వెంకట సుబ్బారావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రాష్ట్ర కమ్మర తెగ కమిటీ చైర్మన్ గా కందుకూరు పట్టణానికి చెందిన సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి కండ్రాతి వెంకట సుబ్బారావును మరియు ప్రధాన కార్యదర్శిగా కండ్రాతి సుధాకర్ తిరుపతి జిల్లా వారిని ఆదివారం ఒంగోలు గిడిజనభవన్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కమ్మర తెగ సంక్షేమ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతేకాకుండా 2012 నుండి ఏకగ్రీవంగా రాష్ట్ర కమ్మర తెగ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా, 2018 లో రాష్ట్ర కమ్మర జెఏసి చైర్మన్ గా కూడా సుబ్బారావును ఎన్నుకున్నారు. అంతకుముందు ఒంగోలులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో నూతన చైర్మన్ గా ఎన్నికైన కండ్రాతి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ తనమీద నమ్మకంతో చైర్మన్ గా, రాష్ట్ర కమ్మర తెగ ఉద్యోగస్తుల చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమ్మర తెగ వారికి ధన్యవాదాలు తెలిపారు. కమ్మర తెగ అభివృద్ధికి సంక్షేమానికి, కమ్మర తెగ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర చైర్మన్ గా తనపై గొప్ప గురుతర బాధ్యతను పెట్టిన తన కమ్మర తెగ వారికి జీవితాంతం రుణపడి ఉంటానని, వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం విశాఖపట్టణానికి చెందిన ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ,అల్లూరు సీతారామ జిల్లా పాడేరు యువ నాయకుడు దువ్వూరి ప్రభాకర్,గుంటూరుకు చెందిన రాష్ట్ర కమ్మర లీగల్ అడ్వైజర్ కండ్రాతి సత్యనారాయణ,పల్నాడు జిల్లాకు చెందిన జెఏసి కన్వీనర్ బాళ్ల శ్రీనివాసులు వినుకొండకు చెందిన కండ్రాతి ప్రసాద్ మరియు రాష్ట్ర కమ్మర నాయకులు అనంతరం సుబ్బారావును ఘనంగా సన్మానించారు. బంధువులు మిత్రులు తోటి ఉద్యోగస్తులు సుబ్బారావుకు శుభాకాంక్షలు తెలిపారు.

ముస్లిం ఐక్యవేదిక కందుకూరు నియోజకవర్గం అధ్యక్షునిగా షేక్ మహబూబ్ బాషా

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఐక్య వేదిక కందుకూరు నియోజకవర్గ అధ్యక్షునిగా షేక్ మహబూబ్ బాషాను నియమించడం పట్ల మిత్రులు స్నేహితులు శ్రేయోభి లాషులు పలువురు అభినందనలు తెలియజేశారు. ముస్లిం ప్రజల సామాజిక, రాజకీయ చైతన్యానికి తన పదవిని ఉపయోగించాలని, ఆర్థికంగా ఆ వర్గాలు బలోపేతం అవడానికి సంస్థ ద్వారా కృషి చేయాలని ఆకాంక్షించారు. అధ్యక్షునిగా సేవలు అందరికి అందు బాటులో ఉండే విధంగా చేస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మహబూబ్ భాషా కు శుభాకాంక్షలు తెలియజేసారు . అభినందనలు తెలిపిన వారిలో స్కందపురి జనార్దన స్వామి దేవా లయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, దమ్మ చక్ర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉపాసక గాండ్ల హరిప్రసాద్, కృష్ణ బలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ప్రతినిధి పాశం కొండయ్య, పాలపిట్ట దీర్ఘ కావ్య రచయిత ముప్పవరపు కిషోర్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు, నెల్లూరు జిల్లా ఐటీ వింగ్ కార్యదర్శి పిడికిటి శంకర్ ఉన్నారు.

అన్ని వర్గాలను మెప్పించే మన వారసుడు'-దర్శకుడు,నిర్మాత,హీరో రమేష్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :ఉప్పు రమేష్ లావణ్య రెడ్డి జంటగా నటించిన చిత్రం 'వీడే మన వార సుడు'. దర్శకత్వం, నిర్మత హీరోగా రమేష్ నిర్మించారు. జనవరిలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం యూనిట్ సోమవారం కందుకూరు మండలం కోవూరు గ్రామంలో కథానాయకుడు నివా సంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కథా నాయకుడు రమేష్ మాట్లాడుతూ రైతుల స్థితిగతులు వారి కష్టాలు బతుకు చిత్రంపై ఈ చిత్రం తీయడం జరిగిందన్నారు. పూర్తిగా పల్లె వాతావరణంలో చిత్రీకరించామని చెప్పారు. ఈ చిత్రం హిట్ చిత్రమవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే అంశాలతో సినిమాను తెరకెక్కించడం జరిగిందన్నారు. కథలో మలుపులు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి అని దర్శకుడు చెప్పారు. కంటెంట్‌పైన నమ్మకంతో ఈ సినిమాను నిర్మించానని పేర్కొన్నారు. అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది అని చెప్పారు. ఈ సినిమాలో లావణ్య రెడ్డి తో పాటు శరణ్య అనే యువతి హీరోయిన్లుగా నటించారని అన్నారు. కెమెరా మ్యాన్ గా గిరి, కో డైరెక్టుగా అమీర్, శీను, అనుభవం ఉన్నా ఆర్టిస్ట్ లతో చిత్రం నిర్మించామని చెప్పారు.

అంగరంగ వైభవంగా గణనాధుని నిమజ్జనం

విశాలాంధ్ర- అనంతసాగరం : గణేష్ శు భయాత్రతో అనంతసాగరం మండల కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లి విరిసింది. ఊరు వాడ నిమజ్జనోత్సవ సందడి నెలకొంది. స్థాని కంగా భక్తు లు,గ్రామ పెద్దలు యువకులు ప్రజలం దరూ అధిక సంఖ్యలో పాల్గొనడంతో సోమవారం గణనాథుని నిమజ్జన కార్య క్రమంలో సందడి వాతావరణ నెలకొంది. గణేశుడి శోభాయాత్రలో ఉత్సవ సమితి సభ్యులతో పాటు గ్రామ యువకులు నృత్యం చేస్తూ స్థానికులను ఉత్సాహపరిచారు. గ్రామంలోని అనేక గణనాథుని ప్రతిమలు ఊరేగింపులో పాల్గొనడంతో పిల్లలు పెద్దల కేరింతలతో ఉత్సాహంతో గ్రామప్రజలందరినీ ఆకట్టుకున్నాయి. స్థానిక బీసీ కాలనీలో సొంత ఖర్చులతో గణేషుని విగ్రహాన్ని ఏర్పాటుచేయడం చాలా ఆనందంగా ఉందని సద్దా రవీంద్రారెడ్డి తెలిపారు. అనంతరం గణేషుని నిమజ్జనం కొరకు ఏర్పాటు చేసిఉన్న స్థానిక అనంతసాగరం చెరువు కట్ట వద్ద గణేష్ విగ్రహాలు నిమజ్జనం శోభాయాత్ర నిమజ్జనంతో పూర్తి చేశారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవం.. వీడియో,రీల్స్ పోటీలు

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు : ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మన జిల్లాలోని చారిత్రాత్మకప్రదేశాలు, సముద్రతీర ప్రాంతాలు,ప్రముఖఆలయాల ఔన్నత్యం తెలిపేలా వీడియో, రీల్స్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జిల్లా టూరిజం కౌన్సిల్ చైర్మన్,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఈ వీడియో పోటీలకు 1 నిమిషంనిడివి వీడియోలు లేదా 15 నుంచి 30 సెకన్ల నిడివి గల రీల్స్‌ను పోటీలకు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల ప్రకృతి ప్రేమికులు జిల్లాలో ప్రసిద్ధి చెందిన దర్శనీయ ప్రదేశాలైన ఉదయగిరి దుర్గం,మైపాడు బీచ్,ఇసుకపల్లి బీచ్‌లైట్‌హౌస్, రామాయపట్నంబీచ్, లైట్‌హౌస్, జొన్న వాడలోనిశ్రీ మల్లికార్జున స్వామికామాక్షితాయి అమ్మవారి ఆలయం, నరసింహకొండలోని శ్రీ మాల్యాద్రి వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, పెంచలకోనలోని శ్రీ పెనుశిల నరసింహస్వామి ఆలయం, నెల్లూరులోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయం, కండలేరు డ్యాం, రిజర్వాయర్, సోమశిల డ్యాం, రిజర్వాయర్ మొదలైన పర్యాటక ప్రదేశాలు కవర్ అయ్యేలా ఒక నిమిషం నిడివి గల వీడియో లేదా 15 నుంచి 30 సెకన్ల నిడివిగల రీల్స్‌ను చిత్రీకరించి క్యూఆర్ కోడ్ ద్వారా ఈనెల 22లోగా ఆన్‌లైన్ పద్ధతిలో పంపాలని కోరారు. అత్యుత్తమ వీడియో, రీల్స్ చిత్రీకరించిన విజేతలకు మొదటి బహుమతి రూ.15 వేలు,2వ బహుమతి రూ.10వేలు, మూడోబహుమతి రూ.5వేలు, ఐదుగురికి వెయ్యి చొప్పునకన్సోలేషన్‌బహుమతులు అందజేయ నున్నట్లు ఆయన చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాల కోసం జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సెల్ నెంబరు 98480 07024ను సంప్రదించాలని ఆయన సూచించారు.

గణనాధునికి ఘనంగా నిమజ్జనోత్సవం- రామయ్య

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : వినాయక చవితిని పురస్కరించుకొని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో గత శనివారం ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన ఉత్సవ కార్యక్రమం సోమవారం సాయంత్రం అర్భాటంగా జరిగింది. యాజమాన్యం కుటుంబ సభ్యులతో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు కోలా హలంగా నిమజ్జన కార్యక్రమానికి వీడ్కోలు పలికారు. కాలేజీ ప్రధాన భవనం వద్ద కరస్పాండెంట్ కంచర్ల రామయ్య క్యాబిన్ వద్ద ట్రాక్టర్ లో అలంకరించిన వినాయక విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారు. తొలుత రామయ్య కొబ్బరికాయ కొట్టగా, కుటుం బ సభ్యులు డాక్టర్ విజయ్ శ్రీనివాస్, ఇంద్రా దేవి, సరిత, ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్లు వినాయకునికి నివేదన సమర్పించారు. ఈ సందర్భంగా కాలేజీలో 1000 వాలాలు, 100 షాట్ల టపాసులతో విద్యార్థులు కోలాహలాలు చేశారు. ఈ సందర్భంగా చిన్నా, పెద్దా తారత మ్యం లేకుండా లెక్చరర్లు, విద్యార్థులు గులాలు చల్లుకున్నారు. ఫస్ట్ ఇయర్ ఓవరాల్ ఇన్చార్జి. జి. ప్రసాద్ ట్రాక్టర్‌ను డ్రైవ్ చేయడం విశేషం. **ఎమ్మెల్సీ శ్రీకారం:** శనివారం రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన గణనాధునికి ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్ దంపతులు తొలి పూజ చేశారు. అనంతరం ప్రతిరోజు ఉదయం- సాయంత్రం పూజారి కోదండ రామాచార్యులు అష్టోత్తర పూజలు సోమవారం ఉదయం వరకు నిర్వహించారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. అటాన మస్ సాధించిన ప్రకాశం లో విద్యార్థులు అన్ని విభాగాలలో అగ్రభాగాన నిలిచేలా ఆశీస్సులు అందించాలని గణనాథునికి పూజలు చేశామని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ విజయ శ్రీనివాస్ వెల్లడించారు అధ్యాపకులు బాల బ్రహ్మా చారి, డాక్టర్ శైలేష్ పాల్గొన్నారు.

పోర్టులో ఘనంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు:అదాని కృష్ణపట్నం పోర్టులో సోమవారం సాయంత్రంగణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోర్ట్ అడ్మిన్ భవనంలో ఏర్పాటుచేసిన గణేష్ ప్రతిమకు గత మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నిమజ్జన వేడుకల్లో ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జీజే రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించితీర్థప్రసాదస్వీకరించారు. అలాగేఅదాని కృష్ణపట్నం పోర్టు పోర్ట్ సి ఓ రాజన్ బాబు, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జీ వేణుగోపాల్, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం అత్యంత వైభవంగాగణేష్ నిమజ్జనంవేడుకను నిర్వ హించారు. ప్రత్యేకపూజలు అనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఏజీఎం గంగా సతీష్, పుచ్చలపల్లి శ్రీనివాసులు, రాజేష్ యాదవ్, వివిధ విభాగాలు హెచ్ ఓ డి లు, అడ్మిన్ టీం, పోర్టు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

సోమశిల ప్రాజెక్టులో అన్నదానం

విశాలాంధ్ర- అనంతసాగరం : అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని ప్రాజెక్టు కాలనీలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో మూడో రోజు వినాయకుని ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీ సాయి కృష్ణ కన్స్ట్రక్షన్ అధినేత మురళీకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కోలాటం ఆడారు. యువతి యువకులు చేయ నిర్వహించిన కోలాటం ప్రజలను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ కార్యనిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని ఉత్సవాల్లో అన్నదానం

విశాలాంధ్ర-ముత్తుకూరు: బ్రహ్మదేవంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద స్థానిక ప్రజలు భక్తిశ్రద్ధలతో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమా లను కూడా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం అనంతరం రాత్రికి దేవుని గ్రామోత్సవం నిర్వహించి బంగాళాఖాతంలో నిమజ్జనం చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆదరణ సందర్భంగా గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు.

వైభవంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర-కావలి : కావలి మండలం నడింపల్లిలో సోమవారం గణేష్ నిమజ్జనం వైభవంగా జరిగింది. గ్రామస్తులంతా కలిసి ఐక్యంగా వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు పూజలు అందుకున్న గణేశుడి ప్రతిమను సోమవారం నిమజ్జనం చేశారు. గణేశుడు విగ్రహాన్ని ఊరేగించి గ్రామాన్ని సమీపంలో ఉన్న సముద్రంలో నిమజ్జనం చేశారు. . గ్రామానికి చెందిన ఓగిరాల సుధాకర్, ఓగిరాల రాంబాబు, అళహరి వెంకట్రావు, నాగరాజు, ధనుష్, శీలం శ్రీనివాసులు, సురేష్, రమణ, శ్రీను తదితరులు ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం వాయిదా

విశాలాంధ్ర-ఉదయగిరి : పొలం పిలుస్తుంది కార్యక్రమం వాయిదా పడినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు వి. చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10 మంగళవారం నుండి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమం కోస్తాలో తుఫాను కారణంగా వాయిదా పడినట్లు ఆయన తెలిపారు ఈనెల 24వ తేదీకి పొడిగించారని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు త్వరలోనే ఉన్నతి అధికారుల ఆదేశాల ప్రకారం తదుపరి షెడ్యూల్ తేదీల వివరాలను తెలియపరుస్తామని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని మండల రైతులు గుర్తించుకోవాలని ఆయన కోరారు.

వేలం పాటలో లడ్డూ రేటు రూ.28 వేలు

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలంలోని వెంగమనాయుడు పల్లి గ్రామంలో సోమవారం మూడో రోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పుట్టి కార్యక్రమం జరిగినది. లడ్డు వేలం పాట నిర్వహించారు. 28 వేలకు ఆ గ్రామానికి చెందిన అరికట్ల సురేష్ నాయుడు దక్కించుకున్నారు.

డిసిసి అధ్యక్షునిగా దేవకుమార్ రెడ్డికి అభినందనలు

విశాలాంధ్ర -విడవలూరు : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా చేవూరు దేవ్ కుమార్ రెడ్డిని నాలుగో సారి అధ్యక్షుడిగా కావటంతో విడవలూరు మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంధం యుగంధర్ సోమవారం విడవలూరులో మాట్లాడుతూ మా గురువు దేవకుమార్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా1985లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా కోవూరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారన్నారు. 2004 వరకు కోవూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా జిల్లా కాంగ్రెస్ నాయకునిగా పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి, డాక్టర్ శైలజనాథ్, గిడుగు రుద్రరాజు ప్రస్తుత అధ్యక్షులు షర్మిల హయాంలో అధ్యక్షునిగా ఎంపిక కావడం జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వినాయక నిమజ్జనంతో జనసంద్రమైన తీరప్రాంతం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం తాటిచెట్లపాలెంలోని సముద్రతీర ప్రాంతం సోమవారం గణేశ నిమజ్జనం సందర్భంగా జనసంద్రాన్ని తలపించింది. మండలంలోని గ్రామాల నుండే కాక చుట్టుపక్కల మండలాల నుండి తీరానికిబారులుతీరిన గణేశ విగ్రహాలతో తాటిచెట్లపాలెం పండగశోభ సంతరించుకుంది. నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా బిట్రగుంట ఎస్ ఐ బోజ్యానాయక్ పటిష్ట పోలీసు వలయం ఏర్పాటుచేశాడు కార్యక్రమంలో విగ్రహాలతో పాటు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు సముద్ర స్నానాలు ఆచరించారు.

గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణనాథులు మూర్తులు మూడో రోజు కావడంతో సముద్ర తీర ప్రాంతంలో నిమర్జనం కార్యక్రమం కోలాహలంగా జరిగింది. పదుల సంఖ్యలో గణనాథులు మేళతాళాలతో తప్పేట్లతో వైభవంగా తల్లి గంగమ్మ ఒడిలో చేయగలరు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గజ ఈతగాళ్లు మరియు మెరైన్ పోలీసులు,సిబ్బంది ముందుసు చర్యలు చేపట్టారు అనంతరం భారీగా వస్తున్న జనసంద్రోహంతో సముద్రంలోని పోనివ్వకుండా మూర్తులను స్థానికుల సహాయ సహకారాలతో లోపలికి పంపించే ప్రయత్నం చేశారు మూడో రోజు కావడంతో భారీగా జనం సముద్ర తీర ప్రాంతాలకు చేరారు సముద్ర స్థానాలు ఆచరించారు.

ఘనంగా ఆర్టీసీ వినాయకుడి నిమజ్జనం

విశాలాంధ్ర-ఉదయగిరి : పట్టణంలోని ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు కలిసి పెట్టిన గణేష్ విగ్రహానికి సోమవారం ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ డిపో దగ్గర నుంచి పట్టణ వీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపు చేపట్టారు. ఊరేగిం పులో స్వామి తీర్థప్రసాదాలు అందరికీ అందజేశారు. బాణాసంచాతో సాంస్కృతిక కార్యక్రమాలతో తమ వినాయకుడికి వీడ్కోలు పలికారు. ప్రతి ఏడాది ప్రత్యేకంగా వినాయకుడిని పెట్టడం స్థానిక ఆర్టీసీలో ఆనవాయితీగా మారింది.కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ఉద్యోగస్తులు కలిసి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనటం మతసామరస్యానికి సోదర భావానికి ప్రతిగా నిలిచింది.

వరద బాధితులకు సేవలందించిన సిబ్బందికి సన్మానం

విశాలాంధ్ర-బిట్రగుంట :విజయవాడలోఅకాలంగాసంభవించినభారీవరదలకు తమవంతు సహాయంచేయుటకు బోగోలు మండలంనుండి విధులు నిర్వర్తించుటకువెళ్ళిన పారిశుద్ధ్య బృందానికి సోమవారంయంపిడిఒ అధ్యక్షతన సన్మానకార్యక్రమంనిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వియన్ ఆర్ పేట కార్యదర్శి మహబూబ్ బాషా, జువ్వలదిన్నె స్వీపర్ ఏడుకొండలు, సిఆర్ పాలెం స్వీపర్ కృష్ణయ్య, బోగోలు స్వీపర్స్ జీవన్, మహేష్ , లను మండలంపరిషత్ అభివృద్ధి అధికారి సుబ్బారావు , ఏఓ గోవిందరావు , టిడిపి మండల కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు, , బోగోలుమాజీ యంపిటిసి చిలకపాటివెంకటేశ్వర్లు , వియన్ ఆర్ పేట సర్పంచ్ గండూరి మంజుల, టిడిపిమండల కార్యదర్శి సుధీర్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని సత్కరించారు. సన్మాన గ్రహీతలకు మండల అధికారబృందం, మండల కన్వీనర్ మాలెపాటినాగేశ్వరరావు 500 చొప్పున 5 మందికి ప్రత్యేక బహుమతులు అందించారు..

ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

విశాలాంధ్ర-విడవలూరు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సోమవారం విడవలూరు అంకమ్మ గుడి వద్ద నుంచి భారీ ర్యాలీతో నినాదాలు చేసుకుంటూ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం డిప్యూటీ తాసిల్దార్ భాను ప్రకాష్‌కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా కవులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ సోమశిల కు ముందు బాగానే ఉన్నా అప్రాన్ పనులు పూర్తిచేయాలి రైతులకు స్మార్ట్ మీటర్ల పేరుతో దోచుకుంటున్న మోసాన్ని వెంటనే ఆపేయాలి అన్నదాత సుఖీభవ అంటూ రైతులకు రూ.20వేలు ఆర్థిక సహాయం అందించాలి సచివాలయ వ్యవస్థ ప్రభుత్వ వ్యవస్థ రైతులను గుర్తించి ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించాలని కోరారు. వ్యవసాయానికి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఆర్థిక సహాయం అందించాలి జీవో నెంబర్ 22ను రద్దు చేయాలి మోటార్లకు మీటర్లు పెడితే రైతులపై అధిక భారం మోపి రైతులను నట్టేట ముంచుతారని గత ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న వాటిని వెంటనే అమలు చేయాలని అన్నారు.

కౌలు రైతు,రైతుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనంతసాగరం : కౌలు రైతు, రైతుల సమస్యలు పరిష్కరించాలి కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం అనంతసాగరం మండల డిప్యూటీ తాహసిల్దార్ గిరీష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల విధానాల వల్ల రైతులు, కౌలు రైతు లు తీవ్రంగా నష్టపోతున్నారనీ, వ్యవసాయ ఖర్చులు పెరగడం వలన అప్పులపాలు అవుతున్నారన్నారని,కౌలు రైతులకు భూ యజమాని సంతకంతో ముడిపెట్టి అనేక చోట్ల కౌలు రైతులు గుర్తిపు కార్డులు పొందక నష్టబోతున్నారన్నారనీ పుల్లయ్య తెలిపారు.రాష్ట్రప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20000 రైతుల బ్యాంక్ ఖాతాలో జమచేయాలన్నారు. వ్యవసాయ మోటర్లకు స్మార్ట్ విద్యుత్ మీటర్లు పెట్టడం రైతులకు తీవ్ర నష్టం వాటికతోందని తెలుపుతూ సోమశిల జలాశయం మారమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా,రైతు సంఘం అనంతసాగరం మండల అధ్యక్షులు రాతకొండ పెంచల నాయుడు,మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్, సత్తార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కైలాస నాదుని కౌలు రూ.11 లక్షల 82, 500

విశాలాంధ్ర -ముత్తుకూరు: మండలంలోని బ్రహ్మదేవం శ్రీ కైలాస నాగేశ్వర ఆలయ భూముల కౌలు వేలం పాటల్లో స్వామివారికి 11 లక్షల 82,500 వచ్చినట్టు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ కుమార్ తెలిపారు. ఒక ఏడాదికి 57 ఎకరాలకు గాను ఈ మొత్తం వేలం పాటల ద్వారా రావడం జరిగిందని ఆయన తెలిపారు. మొత్తం 12 బిట్లుగా వేలంపాట్లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. రైతులు సమన్వయంతో వేలంపాటలు నిర్వహించామన్నారు. అనంతరం ఆలయ శాశ్వత పౌరోహిత్య ట్రస్ట్ కొత్తపల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ 2019 వేలం పాటలో అప్పటి ప్రభుత్వంలో అధికార పార్టీకి చెందిన నాయకులు హడావిడి చేయడం వల్ల అనేక మంది రైతులు వేలం పాటల్లో పాల్గొనలేదన్నారు అలాగే పోలీసుల పహారా మధ్య వేలంపాట్ల నిర్వహించడం వల్ల ఆనాడు రైతులు కొంతమేర భయభ్రాంతులకు గురయ్యారని తెలిపారు. ఈ దఫా జరిగిన వేలం పాటలో అటు ఆలయానికి ఇటు రైతులకు ఇబ్బందులేకుండా వేలంపాట్లను రైతులు పాడడం జరిగిందన్నారు. ధాన్యం ధర స్థిరీకరణ లేనందున రైతులు నష్టపోకుండా ఈ వేలం పాటలో పాల్గొన్నారు ఏ ఒక్కరి కూడా ఇబ్బంది లేకుండా రైతులు స్వచ్ఛందంగా వచ్చి వేలంపాట్లను పాడుకోవడం జరిగిందన్నారు. అలాగే అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడమే కాకుండా సమన్వయంతో వ్యవహరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటికే రెండుసార్లు ఈ వేలంపాట్లను వాయిదా వేయడం జరిగిందని ఇది మూడవ పర్యాయం జరగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ చైతన్య, పార్లపల్లి ఆలయ ఈవో. స్థానిక నాయకులు ఆలూరు విష్ణువర్ధన్ రావు, కలికి మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, , దాసరి సీనయ్య,సతీష్ నాయుడు, నన్ను దీనయ్య, శివ ప్రసాద్, బద్రి, ప ల్లాల రవీంద్ర పల్లికొండ సీనయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో నిమజ్జన ఏర్పాట్లు

విశాలాంధ్ర- అనంతసాగరం: అనంతసాగరం మండలం స్థానిక చెరువు కట్టను ఆత్మకూరు సిఐ గంగాధర్ సోమవారం సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనానికి వచ్చే భక్తుల భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలని, ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఐ గంగాధర్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ మస్తాన్, సోమశిల ప్రాజెక్టు ఏరియా ఎస్సై పి అనూష,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-మనుబోలు: ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని సిపిఎం రాష్ట్ర రైతు విభాగం వ్యవసాయ కూలీ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం మనుబోలు మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన గళం విప్పారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కటికాల వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిశేషయ్య, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు అన్నదానం

విశాలాంధ్ర -కావలి : కావలి డివిజన్ పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రగతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ పిడుగు వెంకటరమణయ్య తండ్రి పిడుగు తిరుపాలయ్య 5వ వర్ధంతి సందర్భముగా కాలేరు గుంట గిరిజనకాలనీలోని పేదలకు అపద్బాందవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావు ఆధ్వర్యంలో బిరియాని పాకెట్స్ అందచేయడం జరిగగింది. ఈ కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు షేక్. బాష మాట్లాడుచు రమణయ్య, వారి కుటుంబసభ్యులు ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా తండ్రి ని గుర్తించుకొని వారిపేరు మీద అన్నదానం,సేవా కార్యక్రమములు చేయడం, సంతోషదాయకమని,హర్షనీయమని తెలిపారు. ఆపద్బాందవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావు, ఒట్టురు మాష్టానయ్య,ఘంటసాల రామచంద్రయ్య, టైం టు హెల్ప్ రమేష్ లోకసత్త మాల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లి,బిడ్డ ఆరోగ్యం సంరక్షించాలి

విశాలాంధ్ర -కావలి: ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ పథకం క్రింద సోమవారం వెంగళరావు నగర్ పిహెచ్‌సిలో ఉచిత వైద్యశిబిరం జరిగింది. పి.హెచ్. సి వైద్యులు డాక్టర్ రమ్య మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. రక్త హీనత లేకుండా, పౌష్టికాహారం తీసుకోవాలని, గర్భవతులు డాక్టర్ల సలహాలు పాటించాలని, తల్లి, బిడ్డ ఆరోగ్య సంరక్షిణే మా బాధ్యత అన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ వారు ఐరన్ ఫోలిక్ సిరప్‌లు, కాల్సియం, విటమిన్స్ టాబ్లెట్స్ పంపిణీచేశారు. ఈకార్య క్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి,సిఓ ప్రసాద్, సూపరవైజర్ సుగుణమ్మ ఎ.యన్.యంలు, ఆషావర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

కౌలు రైతుల సమస్యలను పరిష్కరించండి: రైతు సంఘం

విశాలాంధ్ర -మర్రిపాడు : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం నాయకులు సోమవారం నిర్వహించారు. కౌలు రైతులకు సిసిఆర్ కార్డులను రైతుల సంతకాలతో సంబంధం లేకుండా ప్రభుత్వమే ఇవ్వాలని,పండించిన పంటలకు కనీస మద్దతు ధరలను ఇవ్వాలని కోరారు. అలాగే వ్యవసాయానికి భరోసా పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఖర్చులు ఇస్తామని ఎన్నికల సమయంలో చేసిన వాగ్దాణాన్ని అమలుచేయాలని తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మూలివెంగయ్య, మర్రిపాడు సిపిఎం కార్యదర్శి రంతుల్లా,మండల రైతు సంఘం నాయకులు గంగినేని తిరుపతి నాయుడు,బత్తల రత్తయ్య,గంగినేని వెంకటేశ్వర్లు మండలం లోని రైతులు,కౌలు రైతులు పాల్గొన్నారు.

కావలి వైకుంఠపురంలోని అన్నపుగుంటను పరిరక్షించాలి

విశాలాంధ్ర -కావలి :కావలి మున్సిపాలిటీ పరిధిలోని వైకుంఠపురంలోని అన్నపుగుంటను ప్రభుత్వం పరిరక్షించాలని బీజేపీ కావాలి పట్టణ శాఖ కోరింది. ఈ మేరకు కావలి ఆర్డీవో కార్యాలయంలో పట్టణంలోని పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ వైకుంఠపురం అన్నపుగుంట ప్రాంతంలో ఉంటున్న మాంసం వ్యాపారస్తులు మాంసం వ్యర్థాలను అన్నపుగుంట గుంటలో వేస్తున్నారని తెలిపారు. ఆక్రమణలకు గురైన అన్నపగుంటను వెంటనే సర్వే చేసి ఆక్రమణలను తొలగించాలని, అన్నపుగుంట ను అభివృద్ధి చేయాలని కోరారు.వెంగళరావునగర్‌లో వంటేరు వరదారెడ్డి పార్క్ గత కొంత కాలంగా నిరుపయోగంగా ఉందని తెలిపారు.నిరుపయోగంగా ఉన్న వంటేరు వరదారెడ్డి పార్క్ అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా ఉందని, రాత్రి వేళల్లో ఈ పార్కు ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేసి అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, కూరాకుల సవీంద్ర, పట్టణ కార్యదర్శి సుందర శెట్టి సుజి, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తూమాటి తిరుపతి స్వామి, భాజపా సీనియర్ నేత వల్లెపు తిరుపతయ్య, మేదరమెట్ల మణిదీప్, దేవండ్ల రాకేష్ పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో ప్రజా సమస్యలను పరిష్కరించండి - అదనపు కమిషనర్ శర్మద

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారులనుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ కమిషనర్ విజయవాడలో వరద సహాయక చర్యల విధుల్లో ఉన్న కారణంగా ఆయన ఆదేశాల మేరకు ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అనధికార కట్టడములు, కాలువల పూడికలు, ఆస్తి పన్నులకు సంబంధించిన అంశాలపై ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలపు సమస్యలను అధిగమించేందుకు అవసరమైన ముందస్తుచర్యలు తీసుకోవాలని, అండర్ బ్రిడ్జిలలో వర్షపు నీరు నిల్వకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత,సిల్ట్ తొలగింపు పనులనుచేపట్టాలనిసూచించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వతపరిష్కారం అందించాలని అదనపు కమిషనర్ సంబంధిత సెక్షన్అధికారులకు సూచించారు.విభాగాల వారీగా ఇంజనీరింగ్ 5, టౌన్ ప్లానింగ్ - 7, పబ్లిక్ హెల్త్ - 3, హౌస్ ఫర్ ఆల్ - 3, ఆప్కాస్ -1, మొత్తం 19ఫిర్యాదులనుప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి, ఈ.ఈ.సంజయ్,సిటీ ప్లానర్ దేవీ కుమారీ,మేనేజర్ ఇనాయతుల్లా విభాగాలఅధికారులు, సూపరెంటెండెంట్లు, సిబ్బందిపాల్గొన్నారు.

గొల్లకందుకూరు సర్పంచ్ తెలుగుదేశం పార్టీలో చేరిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని గొల్లకందుకూరు గ్రామసర్పంచ్ బెల్లంకొండ దొరసానమ్మ, ఆమెభర్తబెల్లం కొండపెంచల నారాయణ వైసీపీకి రాజీనామా చేసి నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డిగిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానికసంస్థలప్రజాప్రతినిధులకు పూర్వ వైభవం. అభివృద్ధి కార్యక్రమాల్లో అన్నికాలుగా వారిని భాస్వాములనుచేస్తామన్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో అన్నిరకాలుగా గౌరవం ఉంటుందని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివారెడ్డి, దయాకర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,హరిప్రసాద్ రెడ్డి, బుజ్జి రెడ్డి, వెంకట రమణయ్య, పుండయ్య, గుడిమస్తానయ్య, లచ్చారెడ్డి, శ్రీకాంత్,అజయ్,కిష్టయ్య, దినేష్,రమేష్, మణి,కిరణ్, వెంకటేష్, శ్రీహరి,అంకయ్య, సుధాకర్, మహేంద్ర, పెంచలబాబు, నారాయణ, కన్నయ్య, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

చర్మ పరిశ్రమ రంగంలో దేశానికి అంతర్జాతీయ కీర్తి గాంచిన యలవర్తి నాయుడమ్మ

- నేడు డాక్టర్ నాయుడమ్మ జయంతి

విశాలాంధ్ర - కొండాపురం : వృత్తిరీత్యా అంటరానివాణ్ణి అని సగర్వంగా పరిచయం చేసుకున్న డాక్టర్ యలవర్తి నాయుడమ్మ చర్మ పరిశ్రమ రంగంలో దేశానికి అంతర్జాతీయ కీర్తి తెచ్చిపెట్టిన శాస్త్రవేత్త. నాయుడమ్మ జయంతి సందర్భంగా సీనియర్ గణిత ఉపాధ్యాయులు వల్లా చంద్రశేఖర్ రెడ్డి ఆయన జీవిత విశేషాలు గురించి వివరించారు. డాక్టర్ నాయుడమ్మ 1922 సెప్టెంబర్ 10న తెనాలికి సమీపంలోని యలవర్రు అనే గ్రామంలో జన్మించారు. రాఘవమ్మ , అంజయ్య వారి తల్లిదండ్రులు. బెనారస్ విశ్వవిద్యాలయంలో ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ చదివిన ఆయన ఇంగ్లాండ్, అమెరికా దేశాలలో ఉన్నత చదువులు చదివారు. చిరు ఉద్యోగిగా జీవితం ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగి సిఎల్ఆర్ఐ డైరెక్టర్ గా, సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్‌గా పని చేశారు. ఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా పని చేశారు. జలగం వెంగళరావు, ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఏపీ గౌరవ సలహాదారుగా పనిచేశారు. 1971లో పద్మశ్రీతో కేంద్రం సత్కరించింది. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం సామాన్య ప్రజలకు అందుబాటులోకి రావాలన్నది ఆయన ఆశయం.

ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కలిసిన సిఐ వెంకట్రావు

విశాలాంధ్ర-ఉదయగిరి: వింజమూరు మండల పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాత్రి స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ని సీఐ వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని సీతారాంపురం ఉదయగిరి దుత్తలూరు వరికుంటపాడు మండలాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

మైనార్టీ గురుకుల పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :మైనార్టీ గురుకుల పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించాలని నెల్లూరు జిల్లా కలెక్టరుకు ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు ఆటోనగర్ ప్రాంతంలో మైనారిటీ గురుకుల ప్రభుత్వ పాఠశాల గతకొన్ని సంవత్సరాలుగా ప్రవేటు భవనంలో నడుపుతున్నారు. ఇదిచాలా పురాతనమైన భవనం, విద్యార్థులు సుమారు 300 మంది ఉన్నారు, సరైన వసతులు లేవు, ఈ భవనము ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్నందున కాలుష్యం ఎక్కువై విద్యార్థులు తరచూ అనా రోగ్యం పాలవుతున్నారు. ఈ భవనం బాడుగ నెలకు లక్ష రూపా యలన్నారు. కొత్తూరు లోని అక్కచెరువుపాడులో10 ఎకరాలలో రూ.15 కోట్లతోమైనారిటీ గురుకుల పాఠశాల నూతన భవననిర్మాణం చేశారు. అక్కడ విద్యార్థులకు అన్నివసతులతో పాటూ అధ్యాపకులకు నివాస గృహాలు నిర్మాణం చేశారన్నారు.ఈమైనారిటీ గురుకుల పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఒక వారంలో మైనారిటీ గురుకుల విద్యార్థులను నూతన భవనంలో తరలిస్తామని హామీ ఇచ్చారు.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

విశాలాంధ్ర -మనుబోలు: గమళ్ళపాలెంకు చెందిన ఆటో డ్రైవర్ జెల్లీ మధు ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో గుండె పోటుతో మృతి చెందాడు. అందరితో కలివిడిగా ఉంటూ ఆటో స్టాండ్‌లో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మధు ఆకస్మికంగా మృతిపై ఆటో యూనియన్ నాయకులు తమ సానుభూతి వ్యక్తం చేశారు. అకస్మాత్తుగా మృతి చెందిన తండ్రిని చూసి ఇద్దరు కుమార్తెలు భార్య కన్నీరు మున్నీరయ్యారు.

ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి నెలవేతనాన్ని వరదబాధితులకు విరాళం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: వరద బాధితులకు తనవంతు సాయంగా ఒకనెల వేతనాన్ని విరాళంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. విజయవాడకు భారీ వరద పోటెత్తి ఎంతోమంది ఆహారానికి కూడా ఇబ్బంది పడుతున్న తీరు తనను కలిచివేస్తుందన్నారు. అందుకే వరద బాధితులను ఆదుకునేందుకు ఆయన తనవంతు సహాయంగా ఒక నెలవేతనం రూ.1,75000 చెక్కును వైయస్సార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి పంపారు.

సమస్యలపై స్పందించిన పాలకులు.. ప్రభుత్వ అధికారులు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలో అపరి ష్కృతంగా వున్న సమస్యలపై ఎంపీడీవో వెంకటసుబ్బారావు మండల స్థాయి అధికారులతో కలిసి విశ్వనాథరావుపేటలోని పలు సమస్యలు మీద తనిఖీ చేశారు. అదేవిధంగా గౌరవ శాసనసభ్యులు కృషి ఫలితంగా సోమశిల రిజర్వాయర్ నుంచి కడనూతల చెరువుకి వచ్చిన నీటిని కూడా త్రాగునీటి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ చెరువు వల్ల కడనూతల కోవూరుపల్లి గ్రామస్తుల తాగునీటి వసతులు కొంతమేరకు మెరుగుపడతాయన్నారు. విశ్వనాథరావుపేటలో ముస్లిం మైనారిటీ కాలనీకి రోడ్డు వసతి కావాలని ప్రజలు కోరిన మేరకు ఆ రోడ్డును కూడా పరిశీలించారు. కోవూరుపల్లి బావినగూడ పరిశీలించి అక్కడ ప్రజలకు అందుతున్న త్రాగునీటి వసతులు గురించి కూడా పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు, గ్రామీణ నీటిసరఫరా అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు విశ్వనాథరావుపేట పంచాయతీ కార్యదర్శి భాషా కొరవల్లి పంచాయతీ కార్యదర్శులు ప్రసూన,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

డ్రాపౌట్ పిల్లలను పాఠశాలలో చేర్పించండి

విశాలాంధ్ర-ఉదయగిరి :బడి ఈడు పిల్లలను డ్రాప్ అవుట్ విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలని స్థానిక మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. సోమవారం స్థానిక విద్య వనరుల కార్యాలయంలో మండల సిఆర్ఎంటి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మతమ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని బడి బయట పిల్లలను, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి వయసును బట్టి తగు తరగతులలో చేర్పించాలన్నారు. ప్రతి పాఠశాల యొక్క యుడైస్ ప్లస్‌లో డ్రాప్ బాక్స్‌లోని విద్యార్థుల జాబితాను తీసుకొని వారు ఎక్కడ ఉన్నారు,ఏ పాఠశాలలో చదువుతున్నారు, చదువు తున్నారా లేదా, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారా అనే వివరాలను యుడైస్ ప్లస్ నందు పొందుపరచాలన్నారు. యుడైస్ ప్లస్‌లోని జనరల్ ప్రొఫైల్‌లో ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల యొక్క ఇంటి పేరు, విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, ఆధార్ నెంబరు, తల్లిదండ్రుల పేర్లు, అడ్మిషన్ నెంబర్లు సరిగా ఉన్నావా లేదా అని చూసుకొని అప్డేట్ చేసే విధంగా ప్రధానోపాధ్యాయులకు తెలియజేయవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటిలు, ఎంఐఎస్ అలీమ్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి :కౌలు రైతు సంఘం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం డిమాండ్ చేశారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద వెంటనే రూ. 20000 వారి ఖాతాకు జమ చేయాలన్నారు. కౌలు రైతుల గుర్తింపు కార్డులు యజమానులు సంతకంతో ప్రమేయం లేకుండా ప్రభుత్వమే జారీ చేయాలన్నారు. సాగు దారులను గుర్తించి వారి పేర్లను ఈ క్రాఫ్ లో నమోదు చేయాలన్నారు. స్మార్ట్ మీటర్లను ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. సోమశిల అప్రాన్ పనులు త్వరగా పూర్తి చేయాలని రాబోయేది వర్షాకాలం అని హెచ్చరించారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, 3సిలిండర్లు, సం"కి 15,000లు, విద్యార్థులకు విద్యా దీవెన పథకం అమలు చేయాలన్నారు.సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు కరణ చేయమంటూ అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న లేబర్ చట్టాలను రద్దు విరమించుకోవాలని, నూతన చట్టాలను రద్దు చేయాలన్నారు. రైతులకు ధాన్యం కొరకు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పుల్లైటి మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తంబి రమణయ్య, ప్రజాసంఘాల నాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు ,షేక్ జానీ భాష, నన్నం మాధవయ్య, రేగులగుంట అంకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం రూ. 5లక్షలు

విశాలాంధ్ర-నెల్లూరు: విజయవాడ వరద భాదితుల సహా యార్థం నెల్లూరులోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీని వాసులురెడ్డి చిన్న కుమారుడు మాగుంట నిఖిల్ రెడ్డి రూ. 5 లక్షల చెక్కును అందజేశారు.